# ఆమె కోసం...

మనసొంపుగా

(గత వారం కొనసాగింపు)

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు.

ఆలోచిస్తూనే వుండిపోయాను.

కేశవ్ చెప్పిన మాటలే పదే పదే గుర్తుకొస్తున్నాయి. అతనిమాటలు నమ్మశక్యంగా లేవు. కాని. కాని కేశవ్‌ది అబద్ధం చెప్పే మనస్తత్వం కాదు. ఒకవేళ అబద్ధం చెప్తున్నాడేమోననుకుంటే... అందువల్ల అతనికి లభించే ప్రయోజనం ఏముంది? పోనీ నిజమేచెబుతున్నాడనుకుంటే గాయత్రి ఎందుకలా రెచ్చిపోయి ప్రవర్తిస్తోంది? ఈ చిక్కు సమస్యను ఎలా విడదీయాలి?... అని ఆలోచించాడు. అన్ని కోణాలు నుంచి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను.

అప్పటికే తెల్లవారుతుండడంతో లేచి స్నానం గట్రా ముగించేశాను. కాఫీ రెడీ చేసి రెండు కప్పుల్లో పోసి ముందు వరండాలో పేపర్ చదువుతున్న మామయ్య గార్కి ఓ కప్పు అందించాను. రాత్రి ఆయన కూడానిద్రపోకుండా మేల్కొనే వున్నట్టు ఆయన ముఖం చూస్తేనే తెలుస్తోంది. 'ఏమ్మా! అప్పుడే స్నానం కూడా చేసేసినట్లున్నావ్!" అన్నారు. మామయ్య.

"అవును మామయ్య, మీరసలు రాత్రి నిద్రపోయినట్టు లేదు" అన్నాను.

"నిద్రెలా పడుతుందమ్మా"

"మామయ్య కేశవ్ విషయం గురించి మీరు బెంగపెట్టుకోవద్దు. ఆందోళన పడొద్దు. మీకు అభ్యంతరం లేకపోతే ఈ వ్యవహారాన్ని రాగిణి, గోవిందరాజు అంకుల్, నేనుకలసి పరిష్కరిస్తాం" అన్నాను. "నువ్వు డీల్ చేస్తానంటే ఇక నాకు చింతే వుండదమ్మా. నీ సామర్థ్యం మీద నాకు నమ్మకం వుంది. కాని, రాగిణి చాలా ఫాస్ట్ కదా!..." అని మామయ్య ఇంకేదో అనబోతుండగా, నేను కల్పించుకొని,

"లేదు మామయ్య, రాగిణి చాలా లాజికల్‌గా ఆలోచిస్తుంది. రాగిణి అవసరం నాకు చాలా వుంటుంది." అన్నాను.

"సరే నమ్మ. ఇపుడు నాకు తేలిగ్గా వుంది. ఎంతో బరువుదించేసుకున్నట్టుంది. కాని త్వరగా ఈ సమస్య తేల్చేయాలి. నువ్వేం చేస్తావని నేనడగను, గెట్ ఎ పాజిటివ్ రిజల్ట్. దట్స్ వాట్ ఐ ఎక్స్‌పెక్ట్ ఫ్రమ్ యూ" అన్నారు మామయ్య.

"ఓకే మామయ్య" అనేశాను.

ఆరోజు మధ్యాహ్నం భోజనాలయ్యాక నేను, రాగిణి, గోవిందరాజు అంకుల్ సమావేశమయ్యాం "కేశవ్‌ని కూడా పిలుద్దామా?" అన్నారు. అంకుల్ "వదిన వాడితో మాట్లాడిందిగా. చాలు. వాడు నలుగురి మధ్య అస్సలునోరు విప్పడు. అంతగా అవసరమైతే వదినే వెళ్ళి మాట్లాడుతుందిలే..

ఏంవదినా! ఏమంటాడు వాడు?" అంది రాగిణి.

"క్లుప్తంగా చెప్పాలంటే- కేశవ్, సుభద్ర ప్రేమించుకున్న మాట వాస్తవం. ఒకరికి ఒకరంటే ప్రాణం. కలిసితిరిగారు. కాని ఎప్పుడు హద్దులు మీరలేదు. కానీ సుభద్ర తల్లి గాయత్రికిమాత్రం ఈ ప్రేమ వ్యవహారం ఇష్టం లేదు. ఆవిడ ఓ రోజున కేశవ్‌ని బెదిరించింది. ఈ ప్రేమ వ్యవహారాన్ని విరిచి వేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుని అందుకు కేశవ్‌ని బాధ్యుడిగా చేస్తానని, తన మాట వినకపోతే కూతురికి విషం పెట్టి చంపేస్తానని, లేకపోతే సుభద్రని రేప్ చేశాడని పోలీస్‌కేసు పెడతానని బెదిరించిందట. దానితో మనవాడు కొన్ని రోజులు బెదిరి దూరంగా వుండిపోయాడు. కాని ప్రేమించిన సుభద్రని చూడకుండా వుండలేక ఓ రోజున గాయత్రి ఇంట్లో లేని సమయం చూసి వాళ్ళింటికి వెళ్ళాడంట. అయితే వెంటనే తిరిగొచ్చిన గాయత్రి సుభద్రని బయటకు పిలిచి కేశవ్‌ని ఆ గదిలోనే వుంచి బయట గొళ్ళెం వేసేసి తెల్లవారు ఝామున తీసిందట. కేశవ్ బయటికివచ్చేటప్పటికి ఎదురుగా అంకుల్ కనిపించారట." అని కేశవ్ చెప్పిన విషయాన్ని క్లుప్తంగా వివరించాను.

"ఆరోజు తెల్లవారు ఝామున గాయత్రి మా ఇంటికి వచ్చింది. నానా గొడవ చేసింది. కేశవ్ తన కూతుర్ని రేప్ చేశాడని, తాను గదిలో బంధించానని, పోలీసులకు అప్పగిస్తానని నానారభస చేసింది. ఈ విషయాన్ని పదిమంది ముందు పెట్టి పంచాయితీ చేస్తానంది. ఆ సమయంలో ఆవిడ నోటికి ఏది వస్తే అది మాట్లాడింది. నేను వెళ్ళి బలవంతంగా తలుపు గొళ్ళెం తీసి మన వాడ్ని ఇంటికి తీసుకొచ్చేశాను. మనవాడ్ని ఏది అడిగినా ఏం సమాధానం చెప్పలేదు. చేతుల్తో మొహం దాచేసుకున్నాడు." అని ఆరోజు జరిగిన సంఘటనని వివరించారు గోవిందరాజు అంకుల్.

"మీరు గది గొళ్ళెం తీసినపుడు లోపల సుభద్ర లేదా?" అడిగింది రాగిణి.

"లేదు. అమ్మాయసలు కనిపించలేదు." అన్నారు అంకుల్.

"సుభద్ర గురించి మీరు అడగలేదా?" నేను అడిగాను. "అడిగాను. 'సుభద్ర బాబాయి వచ్చి మనవాడ్ని లోపలికి నెట్టేసి అమ్మాయిని అప్పటికి తీసుకెళ్ళారని, అటు నుంచి అటే పోలీస్ స్టేషన్‌కు వెళ్తాడని గాయత్రి చెప్పింది."

"సుభద్ర బాబాయి వచ్చాడన్న మాటమాత్రం అబద్ధం. ఎందుకంటే సుభద్రను పిలిచి, బయటికి రాగానే గాయత్రియే గొళ్ళెం వేసిందని కేశవ్ చెప్పాడు." అని నేను చెప్పాను.

"ఇదంతా చూస్తుంటే ఏదో ప్లాన్ ప్రకారం చేసినట్టుంది.

"సుభద్ర, గాయత్రి కలిసే ఈ నాటకం ఆడారేమో" అన్నారు అంకుల్.

"ఆ అమ్మాయి అటువంటిది కాదని తనంటే చాలా ప్రేమ అని, కాని తల్లి అంటే తగని భయమని, తల్లి కన్నెర్ర చేస్తే బెదిరిపోతుందని కేశవ్ చెప్పాడు." అన్నాను నేను. "దొందూ దొందే నన్నమాట. ఇద్దరు పిరికివాళ్ళ ప్రేమ కథ" అని నవ్వింది రాగిణి. రెండు క్షణాల తర్వాత మళ్ళీ రాగిణి.

"అవునూ, పోలీస్ కేసులు, గొడవలేమీ లేవు కదా! గాయత్రి మనింటికి ఎందుకు వచ్చినట్టు?" అడిగింది రాగిణి.

"ఆవిడేమీ రాలేదు. జరిగిందంతా తెలిసి మా నాన్నగారుకంగారు పడి ఆవిడ్ని పిలిపించారు. నేనే వెళ్ళి తీసుకొచ్చాను" చెప్పారు అంకుల్.

"ఆవిడ్ని అనవసరంగా పిలిపించారు. అయినా



"అలా కాదు రాగిణీ కేశవ్ ఆ అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయితోనే జీవితమనుకుం టున్నాఢు. అందుకే ఇవుడు ఏం చేయాలి? అని

ఇవుడు కూడా ఇందులో సమస్యేముంది

ఆవిడేదో బెదిరించడానికి అలా అని వుంటుందని తేలిపోయింది, కదా!" అందిరాగిణీ.

మనం ఆలోచించాలి." అన్నాను.

"సామదాన భేద దండోపాయాలున్నాయి. వాటిలో దేనితోనైనా సాధంచవచ్చు. ముందుగా గాయత్రితో డైరెక్ట్‌గా మాట్లాడద ం. ఆవిడ మళ్ళీ కాదు కూడదంటే మరో మార్గం చూద్దాం" అంది రాగిణీ. "ఆండతో మాట్లాడడం అంత సులభం కాదు. ఆవిడ నోటికి అడ్డు అదుపు వుండదు. తట్టుకోవడం కష్టం" అన్నారు అంకుల్.

"అది పెద్ద కష్టమేం కాదు. నేను డీల్ చేస్తాగా! కాని ఇక్కడ నాకులర్ధం కానిపాయింట్ ఒకటుంది. ఆవిడకి కేశవ్‌ని అల్లుడిగా చేసుకోవడం ఇష్టం లేదా? లేక అసలుకూతురి పెళ్ళే ఇష్టం లేదా?" అంది రాగిణీ.

"ఆవిడ మనస్తత్వం బలవంతంగా వుంది. నాకు కొరుకుడు పడని విషయం అదే. ఏకన్న తల్లీ తనకూతురి పై మచ్చ పడేలా వ్యవహరించదు. అందులోనూతన కూతురు చెడిపోయిందని ఇంత బహిరంగంగా చెప్పదు. నిజంగా 'అదే' జరిగిందంటే గుట్టుచప్పుడు కాకుండా మూడు ముళ్ళూ వేయిం చడాడానికి ప్రయత్నించి వుండేది. కాని ఆవిడ ధోరణి చాలా విపరీతంగా దిగుతోంది.మొన్న మామయ్య గారితో ఆవిడ అన్న మాటలు వింటే నాకే మతిపోయింది." అన్నాన్నేను.

"సుభద్ర గాయత్రికన్నకూతురేనా అసలు?" అను మానంగా అడిగింది రాగిణీ.

"భలేదానివేనమ్మా.అందులో అనుమానం లేదు. కన్న కూతురే. అల్లారుముద్దుగా పెంచింది. భర్త పోయాక ఆవిడకి కూతురే సర్వస్వం." అన్నారు అంకుల్

"అవును ఇందాక సుభద్ర బాబాయి అన్నారు ఆయనెవరు?" అడిగాన్నేను.

"సుబ్బారావని కాంట్రాక్టరు. గాయత్రి భర్త తమ్ముడు వేరే ఊళ్ళో వుంటాడు" చెప్పారు అంకుల్.

"నా అనుమానం ఏమిటంటే సుభద్రకు వేరే సంబంధం ఏదో ఖాయంచేసి వుంటారు. లేదా బంధువుల్లో సంబంధం ఏదో నిశ్చయమై వుంటుంది. అందుకే మనవాడి బెడద నుంచి తప్పించుకోవడానికి ఈ బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి వుంటుంది." అంది రాగిణీ.

"అది నిజమే కావచ్చు. అటువంటప్పుడు మనం చేయగలిగిందేమీ లేదు." అన్నారు గోవిందరాజు అంకుల్.

"సంగతేదే ఆవిడే స్పష్టంగా చెప్పేయవచ్చు కద" అన్నాను నేను. ఆ విషయం చెప్పేస్తే మనం ఆ సంబంధాన్ని చెడగొడతామేమోనన్న భయం. అందుకే చెప్పి వుండదు." అంది రాగిణీ.

"సరే! ఇప్పడేం చేద్దాం? ఆవిడ ఇష్టం లేకుండా వీళ్ళిద్దరికీ పెళ్ళి చేయలేం. అందుకే ఈ పెళ్ళి ఆలోచనకి స్వస్తి పలకడం మంచిదనిపిస్తోంది. నాలుగు రోజులు గడిస్తే మన కేశవ్ కూడా మెల్లగా ఆ అమ్మాయి మరచిపోతాడు." అన్నారు గోవిందరాజు అంకుల్. "భలేవారే! ఇంత గొడవ జరిగాక ఇవుడు మనం చేతులు ముడు చుకొని కూర్చోవడమా? వీల్లేదు. దీని అంతు తేల్చాల్సిందే! ఆరు నూరైనా సుభద్ర, కేశవ్‌ల పెళ్ళి జరగాల్సిందే." అంది రాగిణీ. 'సుభద్రని కిడ్నాప్ చేసి తీసుకొచ్చేద్దామా!" అన్నాను నవ్వుతూ.

"సుభద్ర ఇవుడు ఎక్కడుందో తెలీదు. అయినా మళ్ళీ ఆలంటి దుస్సాహసాలంటే మా నాన్నగారు మండిపడతారు. అందుకని మీరేదైనా మార్గం వుంటే ఆలోచించండి" అన్నారు అంకుల్.

ఐదునిముషాల సేపు అందరం ఆలోచనల్లో పడ్డాం. ఆ తర్వాత రాగిణి "ఒక పని చేద్దాం అంకుల్! ముందుగా మనం గాయత్రితో మాట్లా డదాం. అంటే దాదాపు ఇంటరాగేషన్ లాంటి దన్నమాట. మీ ఇంటికి ఆవిడ్ని ఎలాగైనా రప్పిం చండి అక్కడే మాట్లాడదాం. ఆ తర్వాత ఏం చేయాలో నిర్ణయించుకుందాం" అంది రాగిణి. అంకుల్ సరేనన్నారు.

(–వచ్చే వారం ముగింపు ఎలా వుంటుందో!)

–"మోతీలాస్య"